తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం....

హైదరాబాద్
శుక్రవారం
14 నవంబర్ 2025
సంపుటి 87
సంచిక 3
పేజీలు 8
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## తెలంగాణ కేబినెట్ ప్రక్షాళన కదిలిస్తే తేనేతుట్టేనే..

తరంగాలు, హైదరాబాద్ నవంబర్ 13 :
తెలంగాణ మంత్రిగా రాత్రికి రాత్రి అజహరుద్దీన్ తో ప్రమాణం చేయించిన తర్వాత చాలా మంది ఆశావహులు మా పరిస్థితి ఏమిటని కిందా మీద పడ్డారు. అందుకే వారందరికీ మరో బిస్కెట్ వేశారు. జూబ్లిహిల్స్ ఉపఎన్నికలు అయిపోయిన తరవాత కేబినెట్ ప్రక్షాళన చేస్తామని ముగ్గురు, నలుగుర్ని తొలగించి.. అన్ని పదవులు భర్తీ చేస్తామనేది ఆ బిస్కెట్ సారాంశం. చివరికి పీసీసీ చీఫ్ కూడా ఇదే నిజం అనుకుంటున్నారు. తాను కూడా మంత్రి పదవి రేసులో ఉన్నానని.. తనకు అలాంటి ఆలోచనలు లేవని బహిరంగంగా చెప్పడం ద్వారా బయట పెట్టుకున్నారు. కానీ కాంగ్రెస్ రాజకీయాలను చూస్తే.. ఇప్పుడల్లా కేబినెట్ జోలికి రారని అర్థం అయిపోతుంది.

**ఆరు ఖాళీలుంటే ఏడాదిన్నర ఖాళీ పెట్టారు.**

ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పన్నెండు మంత్రి పదవుల్నే భర్తీ చేశారు. మరో ఆరు పదవులు ఖాళీగా ఉన్నాయి. పార్లమెంట్ ఎన్నికల్లో పనితీరును బట్టి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికలు అయిపోయిన ఏడాది వరకూ భర్తీ చేయలేదు. తర్వాత భర్తీ చేసినా మూడింటిని మాత్రమే భర్తీ చేశారు. ముస్లిం మైనార్టీకి ఇవ్వలేదని జూబ్లిహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా గుర్తుకు వచ్చి అజహర్‌కు చాన్స్ ఇచ్చారు.

# జూబ్లీపోరు కి నేడే ఫలితాలు

- గంటలోపే జూబ్లీహిల్స్ ఫలితాల ట్రెండ్
- మధ్యాహ్నంలోపే ఫలితాలు వెల్లడి
- ఉదయం 8 గంటలకు కౌంటింగ్ షురూ
- కౌంటింగ్ కోసం 42 టేబుల్స్ ఏర్పాటు
- 14 న జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపు



తరంగాలు, హైదరాబాద్, నవంబర్ 13
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల కోసం అభ్యర్థులు, పార్టీలతో పాటు రాష్ట్ర ప్రజలంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈవీఎంలు తరలించిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం చుట్టూ కేంద్ర బలగాలతో మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. శుక్రవారం జరగనున్న ఓట్ల లెక్కింపునకు సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఉదయం 8 గంటలకు కౌంటంగ్ ప్రారంభం కానుండగా, మధ్యాహ్నం 1 గంట వరకు లెక్కింపు పూర్తయ్యే అవకాశం ఉంది. అయితే, కౌంటింగ్ మొదలైన గంటలోనే ట్రెండ్ తెలిసే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు. మొత్తం 407 పోలింగ్ స్టేషన్లకు 42 టేబుల్స్ ఏర్పాటు చేశారు. 10 రౌండ్లలోనే పూర్తిస్థాయి ఫలితాలు తేలనున్నాయి. ఒక్కో టేబుల్ వద్ద ముగ్గురు అధికారులు కౌంటింగ్ లో పాల్గొంటారు. అభ్యర్థులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో నుంచి ఈవీఎంలను తీసుకొచ్చి కౌంటింగ్ ప్రారంభిస్తారు.

**ముందుగా హోం ఓట్ల లెక్కింపు..**

ఈ ఉప ఎన్నికలో బుధవారం సాయంత్రం వరకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఒక్కటీ రాలేదు. దీంతో ముందుగా హోం ఓటింగ్ ఓట్లు లెక్కిస్తారని తెలుస్తోంది. హోం ఓటింగ్ కోసం 103 మంది నుంచి అప్లికేషన్లు రాగా, 101 మంది ఓటు వేశారు. ఇద్దరు చనిపోయారు. ఈవీఎంలో ముందుగా షేక్ పేట్ డివిజన్ ఓట్ల లెక్కింపు ప్రారంభం కానుంది. చివరగా ఎర్రగడ్డ డివిజన్ ఓట్లను లెక్కించనున్నారు. ఒక్కో రౌండ్ పూర్తయిన వెంటనే ఫలితాల వివరాలను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేస్తారు. మరోవైపు, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు ఉండగా, పురుషులు 2,08,561, మహిళలు 1,92,779, ఇతరులు 25 మంది ఉన్నారు. ఇందులో 1,94,631 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. వీరిలో 99,771 మంది పురుషులు, 94,855 మహిళలు, ఇతరులు ఐదుగురు ఉన్నారు. మొత్తం 48.49 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.



## జనవరి 19 వరకు కేసీఆర్ పై చర్యలొద్దు - హైకోర్టు

తరంగాలు, హైదరాబాద్, నవంబర్ 13 : తెలంగాణ కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలపై పీసీ ఘోష్ నివేదిక ఆధారంగా కె సి ఆర్ పై ఎలాంటి చర్యలు తీసుకోరాదంటూ గతంలో ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు పొడిగించింది. వచ్చే ఏడాది జనవరి19 వరకు ఆయనతోపాటు హరీశ్ రావు, ఎస్కే జోషి, స్మితా సభర్వాల్తై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని స్పష్టమ్ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయడానికి ప్రభుత్వం తరఫున న్యాయవాదికి 4 వారాల సమయం ఇచ్చింది. తదుపరి విచారణను జనవరి 19కి వాయిదా వేసింది.

# రేవంత్‌రెడ్డితో గ్యాప్ లేదు

## మంత్రి పదవిపై ఆరాటపడట్లేదు - మహేశ్ గౌడ్

- మంత్రి పదవి కోసం తానెప్పుడూ అడగలేదన్న పీసీసీ అధ్యక్షుడు
- మరో పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఢోకా లేదని ధీమా
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు తమదేనన్న మహేశ్
- డీసీసీ అధ్యక్షుల నియామకంపై త్వరలో ప్రకటన ఉంటుందని వెల్లడి
- బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటోందని ఆరోపణ



తరంగాలు, డెస్క్
నవంబర్ 13 : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని, తామిద్దరం పూర్తి సమన్వయం తోనే పనిచేస్తున్నామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. మంత్రి పదవిపై తాను ఆరాటపడటం లేదని, పీసీసీ అధ్యక్షుడిగానే ఎంతో సంతోషంగా ఉన్నానని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు తనకు పూర్తి సహకారం అందిస్తున్నారని, మంత్రి పదవి కావాలని తాను ఎప్పుడూ అడగలేదని ఆయన స్పష్టం చేశారు. బుధవారం గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా ఆయన పలు కీలక అంశాలపై మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ఎంపిక చేయడం తమకు కలిసి వచ్చిందన్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు రిగ్గింగ్ ఆరోపణలు చేస్తున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం కాదని....

2

## బ్యాంకులకు లంచ్ బ్రేక్ ఉండదు

- కౌంటర్లు మూసేస్తే ఫిర్యాదు





తరంగాలు, డెస్క్, నవంబర్ 13 : భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం... ప్రభుత్వ, ప్రైవేట్ లేదా సహకార బ్యాంకుల్లో భోజనం కోసం ఎలాంటి నిర్ణీత సమయం లేదు. భోజన సమయంలో కౌంటర్లన్నీ ఒకేసారి మూసివేయకూడదు. విధుల్లో ఉన్న సిబ్బందిలో ఎవరో ఒకరు రొటేషన్ పద్ధతిలో కస్టమర్లకు తప్పనిసరిగా సేవలు అందించాల్సి ఉంటుంది. ఒకప్పుడు బ్యాంకుల్లో ఈ లంచ్ బ్రేక్ ఉండేది...కానీ ప్రస్తుతం ఇది చెల్లదు. ఒకవేళ ఏ బ్యాంకులోనైనా లంచ్ బ్రేక్ పేరు చెప్పి ఇబ్బంది పెడితే వినియోగదారులు ఆర్‌బీఐ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చు.

# ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..

## - అధికారికంగా ప్రకటించిన కేంద్రం

- దర్యాప్తులో వెలుగులోకి వచ్చిన జైషే మహ్మద్ ఉగ్రసంస్థ ప్రమేయం
- అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలో పాక్ హ్యాండ్లర్లతో చాట్స్
- ఫరీదాబాద్ మాడ్యూల్ పట్టుబడటంతోనే పేలుడు జరిగిందన్న అనుమానాలు
- అరెస్టయిన డాక్టర్లు టర్కీలో పర్యటించినట్లు నిర్ధారించిన అధికారులు



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 : దేశ రాజధాని ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన కారు పేలుడు ఘటనను కేంద్ర ప్రభుత్వం "ఉగ్రచర్య"గా అధికారికంగా ప్రకటించింది. ఈ నెల 10వ తేదీన జరిగిన ఈ దుర్ఘటనలో 10 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే. ఈ కేసు దర్యాప్తులో రోజుకో కొత్త విషయం వెలుగులోకి వస్తోంది. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ప్రభుత్వం ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. "నవంబర్ 10వ తేదీ సాయంత్రం....

2

## కొండా సురేఖపై కేసు ఉపసంహరించుకున్న నాగార్జున



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 : మంత్రి కొండా సురేఖపై అక్కినేని నాగార్జున కేసును ఉపసంహరించుకున్నారు. తనకు, తన కుటుంబానికి క్షమాపణలు చెప్పినందున, మంత్రి పై దాఖలు చేసిన పరువునష్టం దావాను ఉపసంహరించుకుంటున్నట్లు నాగార్జున తెలిపారు. గతంలో నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యలకు చింతిస్తున్నానని మంత్రి కొండా సురేఖ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. నాగార్జునను, ఆయన కుటుంబాన్ని ఇబ్బంది పెట్టాలని కానీ, వారి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించాలని కానీ తన ఉద్దేశం కాదని ఆమె పేర్కొన్నారు. నాగార్జున కుటుంబంపై తాను చేసిన వ్యాఖ్యల్లో ఏదైనా పొరపాటు జరిగి ఉంటే అందుకు చింతిస్తున్నానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని ఆమె తెలిపారు.

# డిసెంబర్ 6న ఢిల్లీలో 6 చోట్ల పేలుళ్లకు జైషే కుట్ర

## - పట్టుబడ్డ ఉగ్రవాదుల వెల్లడి

- బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకార దాడులకు ప్లాన్
- సహచరులు పట్టుబడడంతోనే డాక్టర్ ఉమర్ ఆత్మాహుతి దాడి
- 1992 డిసెంబర్ 6న బాబ్రీ మసీదును కూల్చివేసిన కరసేవకులు



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 :
ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన పేలుడు ఘటనపై వెనక ఉగ్రవాదుల భారీ కుట్ర తాజాగా వెలుగులోకి వచ్చింది. బాబ్రీ మసీదు కూల్చివేతకు ప్రతీకారంగా వచ్చే నెల 6న ఢిల్లీ - ఎన్సీఆర్ పరిధిలో ఆరేడు చోట్ల పేలుళ్లు జరపాలని ఉగ్రవాదులు ప్లాన్ చేసినట్లు తేలింది. ఈ కుట్రను అమలు పరిచే క్రమంలో కారులో అసాల్ట్ రైఫిల్ తో ఓ డాక్టర్ పట్టుబడడం, మిగతా ఉగ్రవాదులనూ పోలీసులు అరెస్టు చేయడంతో పేలుళ్ల ప్లాన్ బెడిసికొట్టింది. సహచరులంతా పట్టుబడడంతో డాక్టర్ ఉమర్ మొహమ్మద్ ఎర్రకోట వద్ద కారులో ఆత్మాహుతి దాడి చేశాడని అధికారులు తెలిపారు. 1992 డిసెంబర్ 6న ఢిల్లీలోని బాబ్రీ మసీదును కరసేవకులు కూల్చివేసిన విషయం తెలిసిందే...

2

# సికింద్రాబాద్ నియోజకవర్గ విద్యార్థులకు

## - కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 :
కేంద్ర మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు కిషన్ రెడ్డి ఒక ముఖ్యమైన ప్రకటన చేశారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బాటలో ఆయన కూడా విద్యార్థుల ఫీజులు చెల్లించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరి పరీక్ష ఫీజులను తన వ్యక్తిగత వేతనం నుంచి చెల్లిస్తానని ఆయన స్పష్టం చేశారు. పేద విద్యార్థుల విద్యకు ఆర్థికపరమైన ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో, అంత్యోదయ స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయమై ఆయన హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌కు ఒక లేఖ రాశారు. నియోజకవర్గంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులెందరు ఉన్నారో, ఎంత మొత్తం అవసరమో తెలియజేయాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. వారం రోజుల క్రితం కేంద్ర సహాయ మంత్రి, బీజేపీ ఎంపీ బండి సంజయ్ కూడా తన నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజును తానే చెల్లిస్తానని ప్రకటించిన విషయం విదితమే. ఈ మేరకు ఆయన సంబంధిత జిల్లాల కలెక్టర్లకు లేఖలు రాశారు.

## జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 : హైదరాబాద్ నగరంలోని జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలో అగ్నిప్రమాదం సంభవించింది. కుత్బుల్లాపూర్ జీహెచ్‌ఎంసీ సర్కిల్ కార్యాలయంలోని మొదటి అంతస్తులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో పలు రెవెన్యూ ఫైళ్లు అగ్నికి ఆహుతైనట్లు సమాచారం. అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. మొదటి అంతస్తులో మంటలు వ్యాపించడంతో ఉద్యోగులు భయాందోళనలతో కార్యాలయం నుంచి బయటకు పరుగులు తీశారు. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# "బాలల దినోత్సవం"



వచ్చింది వచ్చింది నెహ్రూ జన్మదినం
తెచ్చింది తెచ్చింది బాలల దినోత్సవం
ఉదయించే కిరణాలు బాలలు
ప్రగతికి బాటలు బాలలు
ఆకాశాన్ని వెలిగించే నక్షత్రాలు
రేపటి బావి పౌరులు
భావితరానికి వెలుగు దివ్వెలు
చిరునవ్వు నేస్తాలు
బాలకార్మిక వ్యవస్థ అంతమైన రోజే నిజమైన బాలల
పండుగ ఆ రోజు కోసం కలలు కనడం మాత్రమే కాదు
దాన్ని సాధించడానికి మనమంతా కంకణ బద్ధులమై
ప్రతిఒక్కరూ కృషిచేయాలని కోరుకుంటూ
పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు

రచన మంజుల పత్తిపాటి
మాజీ ఆలేరు వ్యవసాయ
మార్కెట్ కమిటీ డైరెక్టర్
యాదాద్రి భువనగిరి జిల్లా
తెలంగాణ రాష్ట్రం
చరవాణి 9347042218

# రేవంత్‌రెడ్డితో గ్యాప్ లేదు
## మంత్రి పదవిపై ఆరాటపడట్లేదు - మహేశ్ గౌడ్

మొదటిపేజీ తరువాయి..
కొట్టిపారేశారు. పోలింగ్ శాతం మరికొంత పెరిగి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ బాగా పెరిగిందని, మరో పదేళ్ల పాటు తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని మహేశ్ గౌడ్ అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా మరోసారి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు. క్యాబినెట్ వి స్తరణ అంశం పూర్తిగా అధిష్ఠానం, సీఎం రేవంత్ రెడ్డి చూసుకుంటారని తెలిపారు. డీసీసీ అధ్యక్షుల నియామకంపై పార్టీ అధిష్ఠానం కసరత్తు పూర్తి చేసిందని, ఏ క్షణంలోనైనా జాబితా వెలువడవచ్చని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలను హైకోర్టు ఆదేశాల ప్రకారమే నిర్వహిస్తామని చెప్పారు. విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుంటే, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. అలాగే, బిహార్



ఎన్నికల్లో మహాఘట్‌బంధన్ కూటమి విజయం సాధిస్తుందన్న నమ్మకం ఉందని మహేశ్ గౌడ్ పేర్కొన్నారు.

# ఢిల్లీ పేలుడు కేసు
## మూడో కారు కూడా స్వాధీనం



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 : ఢిల్లీ పేలుళ్ల కేసుకు సంబంధించి దర్యాప్తులో కీలక పురోగతి లభించింది. ఈ ఘటనలో ఉగ్రవాదులు ఉపయోగించిన మూడో కారును అధికారులు గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు. ఫరీదాబాద్‌లోని అల్-ఫలాహ యూనివర్సిటీ క్యాంపస్‌లో డాక్టర్ షాహీన్ కు చెందిన మారుతి సుజుకి బ్రెజా కారును పోలీసులు కనుగొన్నారు. ఈ కేసులో ఇప్పటికే ఓల్డ్ ఢిల్లీలో జరిగిన పేలుడు ఘటనకు సంబంధించి డీఎన్ఏ పరీక్షల ద్వారా ఉమర్ ఉన్ నబీ అనే వ్యక్తిని నిందితుడిగా గుర్తించారు. భద్రతా వర్గాల సమాచారం ప్రకారం, ఈ ఉగ్రవాద మాడ్యూల్ 'స్పెక్టాక్యులర్ టెర్రర్ అటాక్' పేరుతో భారీ విధ్వంసానికి ప్లాన్ చేసింది. దీని కోసం మొత్తం మూడు వాహనాలను సిద్ధం చేసింది. ఈ కార్లతో మొదట ఐఈడీ పేలుళ్లు జరిపి, ఆ తర్వాత అసాల్ట్ రైఫిళ్లతో కాల్పులకు తెగబడాలని కుట్ర పన్నారు. ఇందుకోసం హ్యుందాయ్ ఐ20, రెడ్ ఫోర్డ్ ఎకోస్పోర్ట్, మారుతి బ్రెజా కార్లను సమకూర్చుకున్నారు. వీరి ప్లాన్‌లో భాగంగా ఇప్పటికే ఐ20 కారును ఎర్రకోట సమీపంలో పేల్చివేశారు. మిగిలిన రెండు వాహనాల కోసం పోలీసులు 'బీ ఆన్ ది లుకౌట్' (బోలో) హెచ్చరికలు జారీ చేశారు. వాటిలో మరిన్ని పేలుడు పదార్థాలు ఉండవచ్చనే అనుమానంతో గాలింపు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో, బుధవారం ఫరీదాబాద్‌లో రెడ్ ఫోర్డ్ ఎకోస్పోర్ట్ కారును అధికారులు గుర్తించారు. తాజాగా, డాక్టర్ షాహీన్‌కు చెందిన బ్రెజా కారును యూనివర్సిటీ క్యాంపస్‌లో కనుగొన్నారు. ఈ వాహనాలను సమకూర్చడంలో ఉమర్ ఉన్ నబీ కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. లోతుగా దర్యాప్తు చేయగా ఈ మాడ్యూల్ లక్ష్యం కేవలం ఢిల్లీ మాత్రమే కాదని, అయోధ్య కూడా వారి టార్గెట్ లిస్టులో ఉందని తెలిసి అధికారులు అప్రమత్తమయ్యారు. అయోధ్యలోని రామ మందిరంలో నవంబర్ 25న కుంకుమ పతాకావిష్కరణ సందర్భంగా ఉగ్రదాడికి ప్లాన్ చేసినట్లు వెల్లడైంది. ఈ పేలుళ్ల కోసం అమ్మోనియం నైట్రేట్, ఆర్డీఎక్స్ మిశ్రమాన్ని సిద్ధం చేసుకున్నట్లు గుర్తించారు. ఈ భారీ ఉగ్రకుట్రకు 2022లోనే టర్కీలో బీజం పడినట్లు భద్రతా సంస్థలు తెలిపాయి. టర్కీలోని 'ఉకాసా' అనే హ్యాండ్లర్ మార్గదర్శకత్వంలో ఉమర్ ఈ కుట్రను నడిపినట్లు తేలింది. ప్రస్తుతం ఈ మాడ్యూల్‌కు సంబంధించిన మరిన్ని వివరాలు రాబట్టేందుకు పోలీసు బృందాలు దర్యాప్తును కొనసాగిస్తున్నాయి.

# ఎర్రకోట పేలుడు ఉగ్రచర్యే..
## - అధికారికంగా ప్రకటించిన కేంద్రం

మొదటిపేజీ తరువాయి..
ఎర్రకోట వద్ద కారు పేలుడు రూపంలో దేశ వ్యతిరేక శక్తులు ఘోరమైన ఉగ్రదాడికి పాల్పడ్డాయి. ఉగ్రవాదంపై దాని అన్ని రూపాల్లోనూ జీరో టాలెరెన్స్ విధానానికే భారత్ కట్టుబడి ఉందని కేబినెట్ పునరుద్ఘాటిస్తోంది" అని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ ఘటనపై ఇప్పటికే యూఏపీఏ, ఉగ్రవాద నిరోధక చట్టాల కింద ఎఫ్ఐఆర్ నమోదైంది.



జమ్మూకశ్మీర్ పోలీసులు ఛేదించారు.

### వెలుగులోకి జైషే కోణం
ఈ కేసు దర్యాప్తులో పోలీసులకు కీలక ఆధారాలు లభ్యమవుతున్నాయి. అరెస్టయిన డాక్టర్ల ఫోన్లలోని టెలిగ్రామ్ చాట్ల ద్వారా ఈ ఘటన వెనుక జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రమేయం స్పష్టంగా కనిపిస్తోందని అధికారులు చెబుతున్నారు. పాకిస్థాన్‌లోని జైషే హ్యాండ్లర్లతో వీరు టెలిగ్రామ్ ద్వారా సంప్రదింపులు జరిపినట్లు ప్రాథమిక విశ్లేషణలో తేలిందని ఓ సీనియర్ అధికారి తెలిపారు.

### భయంతోనే పేలుడు జరిగిందా?
ఇది ప్రణాళిక ప్రకారం జరిగిన దాడా? లేక భయంతో చేసిన పేలుడా? అనే కోణంలోనూ దర్యాప్తు జరుగుతోంది. ఫరీదాబాద్‌లో ఓ ఉగ్రవాద మాడ్యూల్‌ను పోలీసులు పట్టుకున్న తర్వాత, భయంతోనే ఉగ్రవాదులు ఈ పేలుడుకు పాల్పడి ఉండవచ్చని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు. ఫరీదాబాద్‌లో అరెస్టయిన వారికి, ఈ కేసులో అనుమానితుడైన డాక్టర్ ఉమర్‌కు సంబంధాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ కేసులో ఉన్నత విద్యావంతులైన డాక్టర్లు, తీవ్రవాద భావజాలంతో ప్రభావితమైన నెట్‌వర్క్‌ను

### టర్కీ పర్యటన నిర్ధారణ
ఈ క్రమంలోనే, అనుమానితులు డాక్టర్ ఉమర్ నబీ, డాక్టర్ ముజమ్మిల్ షకీల్ గనాయీ 2022లో టర్కీ వెళ్లినట్లు అధికారులు ధ్రువీకరించారు. అక్కడ తమ హ్యాండ్లర్లతో వీరు సమావేశమై ఉండవచ్చని భావిస్తున్నారు. ఈ పర్యటనకు సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఇదిలా ఉండగా, అరెస్టయిన డాక్టర్ షాహీన్ షాహిద్ మాజీ భర్త డాక్టర్ జాఫర్ హయత్ మీడియాతో మాట్లాడుతూ... ఆమె జీవితం ఇలా మలుపు తిరుగుతుందని తాను ఎప్పుడూ ఊహించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాన్పూర్‌లోని ఓ ఆస్పత్రిలో కంటి వైద్యుడిగా పనిచేస్తున్న ఆయన, తమకు 2003లో వివాహమైందని, ఇద్దరు పిల్లలు ఉన్నారని తెలిపారు. "ఆస్ట్రేలియా లేదా యూరప్ వెళ్దామని షాహీన్ పట్టుబట్టేది, కానీ నేను ఇక్కడే ఉండాలనుకున్నాను. ఓ రోజు ఉన్నట్టుండి ఆమె మమ్మల్ని వదిలి వెళ్లిపోయింది. 2015లో విడాకులు తీసుకున్నాం, ఆ తర్వాత తిరిగి రాలేదు" అని ఆయన వివరించారు.

# ఆర్టీసీని లాభాల్లోకి తెచ్చే కార్యాచరణ రూపొందిస్తున్నాం
## - మంత్రి పొన్నం ప్రభాకర్



తరంగాలు, డెస్క్, నవంబర్ 13 : నష్టాల్లో ఉన్న డిపోలను లాభాల్లోకి తెచ్చేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ ఆదాయం పెంచే మార్గాలను అన్వేషించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కొత్త కాలనీలకు రూట్‌లు పెంచే విషయమై అధ్యయనం చేయాలని సూచించారు. కారుణ్య నియామకాల కింద ఎంపికైన కండక్టర్ల ప్రొవిజన్ పీరియడ్ రెండేళ్లకు తగ్గించాలని అన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీ డిపోలు లాభాల్లోకి వచ్చేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆరాంఘర్ బస్సు టెర్మినల్ కోసం పోలీసు శాఖ భూములపై చర్చించాలని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో కొత్త డిపోలకు స్థల పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. బస్సు ప్రమాదాలను తగ్గించడానికి డ్రైవర్ మానిటరింగ్ సిస్టం అమలు చేస్తామని అన్నారు. త్వరలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో జూమ్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు.


# డిసెంబర్ 6న ఢిల్లీలో 6 చోట్ల పేలుళ్లకు జైషే కుట్ర
## - పట్టుబడ్డ ఉగ్రవాదుల వెల్లడి

మొదటిపేజీ తరువాయి..
రామజన్మభూమిలో మసీదు నిర్మించారనే ఆరోపణలతో కరసేవకులు ఈ కూల్చివేతకు పాల్పడ్డారు. దీనిపై పాకిస్థాన్ కేంద్రంగా ఉగ్రవాద కార్యకలాపాలు కొనసాగిస్తున్న జైషే మహ్మద్ సంస్థ పలుమార్లు హెచ్చరికలు జారీ చేసింది. బాబ్రీ కూల్చివేతకు ప్రతీకారంగా భారత్ లో పేలుళ్లకు పాల్పడతామని తెలిపింది. తాజాగా వచ్చే నెల 6వ తేదీన ఢిల్లీ%-%ఎన్సీఆర్ పరిధిలో పేలుళ్లకు ప్లాన్ చేసింది. పోలీసులకు పట్టుబడక ముందు ఉగ్రవాదులు ఢిల్లీలోని పలు ప్రాంతాలలో రెక్కీ నిర్వహించినట్లు తేలింది. ఆత్మాహుతి దాడికి పాల్పడిన డాక్టర్ ఉమర్ మహ్మద్ ఎరుపు రంగు కారులో ఎర్రకోటతో పాటు ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహించాడని పట్టుబడిన ఉగ్రవాదులు వెల్లడించినట్లు సమాచారం.



డాక్టర్లు కావడంతో వారిని ఎవరూ అనుమానించలేదని తెలుస్తోంది. ఈ క్రమంలోనే పేలుళ్లకు అవసరమైన ఐఈడీ సహా ఇతరత్రా ఏర్పాట్లను ఉగ్రవాదులు పకడ్బందీగా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. కారులో అసాల్ట్ రైఫిల్ తో డాక్టర్ పట్టుబడడంతో ఈ ఉగ్రవాద డొంక కదిలిందని, మిగతా ఉగ్రవాదులు పట్టుబడడంతో పేలుళ్ల కుట్ర భగ్నమైందని అధికారులు వెల్లడించారు.

# రోడ్డు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ మరమ్మత్తులు చేపించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు







జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్ 13,(తరంగాలు) : మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ ప్రభావంతో జఫర్‌గడ్ మండలంలోని హిమ్మత్ నగర్ సూరారం రోడ్లను తక్షణమే ఆర్ అండ్ బీ పంచాయతీరాజ్ శాఖకు ఆదేశించగా కడియం శ్రీహరి తాత్కాలిక నిధుల నుండి జఫర్‌గడ్ మండలం జఫర్‌గడ్ - హిమ్మత్ నగర్ - సూరారం వైపు వెళ్లే దారిలో రోడ్డు కుంగిన ప్రాంతాన్ని స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య సందర్శించి, పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి, సమస్యలను తెలుసుకుని, తక్షణమే రోడ్డు మరమ్మత్తు పనులు చేపించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య రోడ్డు పనులు పూర్తి చేసినందుకు శాసనసభ్యులు కడియం శ్రీహరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించి రోడ్ మరమ్మత్తులు చేపించిన స్టేషన్ ఘనపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య

# సిసి రోడ్డు పనులు ప్రారంభం

**- ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన మాజీ ఉప సర్పంచ్ అనిల్**



జఫర్గడ్ ప్రతినిధి, నవంబర్13, (తరంగాలు) : మండలంలోని తీగారం గ్రామం ఏస్సీ కాలనీలో సిఆర్ ఆర్ యస్ సీపీ నిధుల కింద 10 లక్షల రూపాయల సిసి రోడ్డును ఘనపూర్ శాసనసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి మంజూరు చేశారు. ఈ సందర్భంగా తీగారం గ్రామానికి ఎస్సీ కాలనీలో సిసి రోడ్లు మంజూరు చేసినందుకు ఎస్సీ కాలనీ వాసులు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ గొనే జయపాల్ , మాజీ ఎంపిటిసి గోనే సంధ్యా రాజేష్ ,మాజీ ఉపసర్పంచ్ కలకోట అనిల్ కుమార్ , గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టబోయిన గోపాల్ ,రైతు కోఆర్డినేటర్ గడ్డం రవీందర్ , సీనియర్ నాయకులు కడారి బిక్షపతి , అనుముల సంపత్ , సముద్రాల కుమార్ , ఎల్మకంటి స్వామి , కలకోట స్వామి , కూస మల్లయ్య మండల ఐలయ్య ,కలకోట యాదగిరి , కలకోట పరశురాములు , జ్యోతి బాబు, జైలు, రాజు, యూత్ నాయకులు సముద్రాల నాగేష్ కలకోట సురేందర్, కలకోట రాజశేఖర్, సింగపురం నరేష్ , దిలీప్, అనిల్, మహేశ్, కుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసమే కార్డన్‌సెర్చ్ - అచ్చంపేట డి.ఎస్.పి. శ్రీనివాస్





కల్వకుర్తి,నవంబర్ 13, తరంగాలు ప్రతినిధి : ప్రజల శ్రేయస్సు కోసమే పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని, అందులో భాగంగానే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని అచ్చంపేట డి.ఎస్.పి. శ్రీనివాస్ తెలిపారు. గురువారం నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అచ్చంపేట డి.ఎస్.పి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో అచ్చంపేట టౌన్ లో జిల్లా పోలీసులు కార్డెన్ సెర్చ్ నిర్వహించారు .అచ్చంపేట టౌన్ శివ సాయి నగర్ కాలనీ లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ ను డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 70 మంది పోలీస్ సిబ్బంది తోటి నిర్వహించడం జరిగింది. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో ఇంటింటికి వెళ్లి తనిఖీలు నిర్వహించారు. సరైన పత్రాలు లేని 58 బైకులను,ఒక్క ఆటో, ఒక్కకారు సీజ్ చేయడం జరిగిందని,ఈ సీజ్ చేయబడిన వాహనాల యొక్క కాగితాలను పరిశీలించిన అనంతరం రిలీజ్ చేయడం జరుగుతుందని డి.ఎస్.పి.శ్రీనివాస్ తెలిపారు. అనుమానిత వ్యక్తులకు షెల్టర్ ఇవ్వకూడదని, నేరరహిత గ్రామాలుగా చేయాలనే ఉద్దేశంతోనే కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రజలందరూ తప్పకుండా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని, సరైన పత్రాలు లేని వాహనాలు కొనుగోలు చేయరాదని, వాహనం నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్ / సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సి.ఐ. నాగరాజు. సబ్ డివిజన్ పరిధిలోని ఎస్.ఐ.లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎయిర్పోర్ట్ పనుల్లో జాప్యం జరగకూడదు

- చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలి
- మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలించిన వరంగల్ ఎంపీ డాక్టర్.కడియం కావ్య





వరంగల్ ప్రతినిధి, నవంబర్ 13,తరంగాలు : ఎయిర్పోర్ట్ పనుల్లో జాప్యం జరగకూడదని,చిన్న చిన్న సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మామునూర్ ఎయిర్ పోర్టు స్థల విస్తరణ పనులు పరిశీలించారు. ఓరుగల్లు ప్రజల విమానాశ్రయం కల త్వరలోనే నెరవేరబోతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేశారు. నక్కల పల్లి చెరువు, గాడిపల్లి చెరువులతో పాటు ఎయిర్ పోర్ట్ కు వెళ్ళే రోడ్లను ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్వయంగా సందర్శించి పరిశీలించారు. మామునూరు ఎయిర్పోర్ట్ పనుల్లో ఎక్కడ జాప్యం లేకుండా చూడాలని అధికారులకు ఎంపీ సూచించారు. అనంతరం అధికారులు మ్యాప్ ద్వారా స్థల విస్తరణ పనులను ఎంపీ కి వివరించారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యగారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో విమనాశ్రయం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. మామునూరులో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు ప్రణాళిక రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. ప్రయాణికుల సేవలతో పాటు కార్గో సేవలను సైతం అందించేందుకు ప్రణాళికలు చేస్తున్నట్లు తెలిపారు. వరంగల్‌ను రాష్ట్ర రెండో రాజధానిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని అన్నారు. కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కు పక్కనే ఉన్నందున ఎయిర్ పోర్ట్ సర్వీసులు ప్రారంభమైతే వరంగల్ ప్రగతి లో దూసుకుపోతుందన్నారు.

# వయోవృద్ధుల హక్కులను, గౌరవాన్ని కాపాడాలి

**- సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు కమిటీ సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి**

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 13,తరంగాలు : వయోవృద్ధుల హక్కులను కాపాడటం, వారిని గౌరవించడం అందరి బాధ్యత అని సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు కమిటీ సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, డి.డబ్లు.ఓ.జయంతి అన్నారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా హన్మకొండ జిల్లా పరిషత్ ఆవరణలో గల సీనియర్ సిటిజన్స్ డే కేర్ సెంటర్ నందు కన్వర్జెన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు కమిటీ సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి, డి.డబ్లు.ఓ.జయంతి,ఇతర వయోవృద్ధుల అసోసియేషన్ బాధ్యులు, వయోవృద్ధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారం రోజుల కార్యచరణ గురించి చర్చించారు. వయోవృద్ధులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని, వయోవృద్ధుల చట్టాల పై అవగాహన కల్పించేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు చేయాలని, మనసిక ఉల్లాసము కలిగించే కార్యక్రమాలు చేపట్టే కార్యక్రమాలు వారం రోజుల ప్రణాళిక వయోవృద్ధుల సూచనలతో రూపొందించారు. వయోవృద్ధుల పోస్టర్ ను డాక్టర్ అనితా రెడ్డి, డి డబ్ల్యు ఓ జయంతి, వయోవృద్ధుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజన్స్



ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి, డి.డబ్లు.ఓ.జయంతి , ఎఫ్.ఆర్. ఓ రవి కిరణ్, డే కేర్ సెంటర్ నిర్వహకులు చంద్రజిత్ రెడ్డి అసోసియేషన్ బాధ్యులు యుగెందర్, దేవాచారి, సరళ, రవీందర్,, డాక్టర్ ఉష, వాణి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

- ఆరుగురు పేకాట రాయుళ్ల అరెస్టు
- వెల్దండ ఎస్.ఐ. కురుమూర్తి



వెల్దండ, నవంబర్ 13, తరంగాలు : వెల్దండ మండల కేంద్రంలోని కుప్పగండ్ల గ్రామ శివారులోని పేకాట స్థావరంపై వెల్దండ పోలీసులు మెరుపు దాడి చేసి ఆరుగురు పేకాట రాయులను పట్టుకున్నారు. కుప్పగండ్ల గ్రామ శివారులోని రైస్ మిల్ వెనకాల కొందరు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై వెల్దండ ఎస్సై కురుమూర్తి అకస్మాక దాడి చేశారు. ఈ దాడిలో పేకట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వెల్దండ ఎస్సై కురుమూర్తి మాట్లాడుతూ పేకాట ఆడుతున్న వ్యక్తుల దగ్గరి నుండి 7790 రూపాయలు నగదు స్వాధీనం చేసుకున్నామని,పేకాట ఆడుతున్న 6 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వెల్దండ ఎస్సై కురుమూర్తి తెలియజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

- **మహబూబాబాద్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఐకేపీ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహబూబాబాద్ ఎమ్మెల్యే డా మురళీ నాయక్ ప్రారంభించారు.**



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, నవంబర్.13, తరంగాలు : మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి, ముడుపుగల్ గ్రామాల్లో ఐకేపీల ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లను ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఐకేపీ సొసైటీల ద్వారా సెంటర్లను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ధాన్యంలో తేమశాతం 17కి మించకుండా ఉండాలని, బాగా ఎండబెట్టి తాలు మట్టి లేకుండా ఉ ండే విధంగా చూడాలని, 41 కేజీలు మాత్రమే తూకం వేసి ఆన్లైన్‌లో అప్లోడ్ కాగానే మూడు రోజుల వ్యవధిలో ఖాతాల్లో డబ్బులు జమచేస్తారని తెలిపారు. సంబంధిత రైతు భూమికి సంబంధించిన ఏ గ్రేడ్ మద్దతు ధర రూ.2389, సాధారణ రకం రూ.2369, సన్నరకం ధాన్యంకు అదనంగా బోనస్ రూ.500 ఇస్తారని ఎమ్మెల్యే తెలిపారు. గత సీజన్ బోనస్ డబ్బులు అకౌంట్లో పడలేదని కొందరు రైతులు ఎమ్మెల్యే అడుగగా త్వరలో గతంలో కూడా ఇవ్వని అమౌంట్ అకౌంట్లో పడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ జిల్లా అధికారి ఏ డి ఏ శ్రీనివాసరావు, ఎమ్మార్వో రాజేశ్వరరావు, ఎంపీడీవో సుస్మిత, జిల్లా నాయకులు, మండల నాయకులు, పట్టణ నాయకులు, యూత్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు, మహిళా సంఘాల నాయకులు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు రైతులు హోమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఉప్పరపల్లి క్రీడాకారులు



వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 13,తరంగాలు : రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఉప్పరపల్లి క్రీడాకారులు ఎంపికయ్యారు. ఉ మ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన హనుమకొండ లో జరిగిన వాలీబాల్ సీనియర్ క్రీడా ఎంపిక పోటీలలో వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి గ్రామ క్రీడాకారిణులు సూర అనుకావ్యంజలి, దాడి వైష్ణవి, తుమ్మ చందన, కీర్తి హారిక పాల్గొని వారి క్రీడా ప్రతిభతో ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లా మేడ్చల్ లో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ వాలీబాల్ పోటీలలో పాల్గొనే వరంగల్ మహిళా జట్టుకు ఎంపిక అయ్యారని వరంగల్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కోశాధికారి, వాలీబాల్ కోచ్ జలగం రఘువీర్, ఉప్పరపల్లి వ్యాయామ ఉపాధ్యాయులు బొల్లేపల్లి వీరస్వామి తెలిపారు. వారి క్రీడా ప్రతిభతో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను ఉప్పరపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుమసు వేణు, పాఠశాల ఉ పాధ్యాయులు,గ్రామస్తులు,పాఠశాల పూర్వ విద్యార్థులు అభినందించారు.

# ఉద్యోగాల నుండి తొలగించడం అన్యాయం



కేసముద్రం, మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, నవంబర్. 13, తరంగాలు : బుధవారం నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు విద్యావనరుల కేంద్రం నుండి పాఠశాలకు తరలిస్తుండగా జరిగిన ఆటో ప్రమాదంలో విద్యార్థులు గాయపడిన సంఘటనకు సంబంధించి బాధ్యులను చేస్తూ మండల విద్యావనరుల కేంద్రం సిబ్బందిని మరియు సిఆర్పిని ఉద్యోగం నుంచి తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కేసముద్రం మండలంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో మధ్యాహ్న భోజన సమయంలో ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ల సంఘం నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్ల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు షేక్ ఖాదర్ మాట్లాడుతూ ఎలాంటి విచారణ జరపకుండా,సంఘటనకు ఏమాత్రం సంబంధంలేని సమగ్ర శిక్షా ఉద్యోగులను ఉద్యోగం నుండి తొలగించడం అన్యాయమని,రెండు రోజుల క్రితం 825 మంది సిఆర్పిలకు విద్యాశాఖ కమీషనర్ షోకాజ్ నోటీసు ఇవ్వడం కాంట్రాక్ట్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం యొక్క వ్యతిరేక వైఖరి కనిపిస్తోందని అన్నారు. గత సంవత్సరం రెగ్యులర్ కోసం సమ్మె చేసిన సాకుతో ప్రభుత్వం మరియు అధికారులు కుట్రపూరితంగా వ్యవహరిస్తూ,ఒత్తిడి చేస్తూ,సంబంధం లేని విషయాలకు సమగ్ర శిక్షా ఉ ద్యోగులను బాధ్యులను చేస్తూ మానసికంగా ఆందోళనకు గురి చేస్తున్నారని, దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఇప్పటికైనా వెంటనే టర్మినేషన్ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగులు వెన్ను బిక్షపతి,పత్తిపాక ఉపేందర్,బానోత్ బిక్షపతి పాల్గొనడం జరిగింది.

# అల్ఫోర్స్ హైస్కూల్ (సీబీఎస్ఈ)లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం









వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 13,తరంగాలు : విద్యార్థులకు పరిపాలన పట్ల అవగాహన కల్పించడం తో పాటు పరిపాలన యొక్క ప్రభావాలను తెలియపరిచినట్లయితే వారు పలు కార్యకలాపాలను చక్కగా అమలు పరచగలుగుతారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. గురువారం అల్ఫోర్స్ హైస్కూల్ (సీబీఎస్ఈ) లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వపు లక్షణాలను తెలియపరచాలని మరియు నాయకత్వపు లక్షణాల యొక్క విశిష్టతను తెలియపరచినట్లయితే వాటిని పెంపొందించుకుంటారని, పలు కార్యక్రమాలలో పై చేయి సాధించడమే కాకుండా విజేతలుగా ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా తరగతి గదిలోని విషయాలను నేర్చుకోవడమే కాకుండా సమాజం పట్ల విస్తృతంగా అవగాహనను పెంపొందించుకొని ముందంజలో నిలవాలని సూచించారు. బాలల దినోత్సవం విద్యార్థులకు గొప్ప పండుగని, ఈ పండుగ సాంప్రదాయంగా వస్తున్నటువంటి స్వయం పరిపాలన దినోత్సవాన్ని వేడుకగా.. ఉత్సాహంగా నిర్వహించుకోవడం చాలా గొప్ప విషయమని అన్నారు. విద్యార్థులు చక్కటి విషయాలను వారి మిత్రులతో పంచుకోవడం ఆనందాన్ని కలిగించిందని వారు చెప్పారు. వేడుకల సందర్భంగా విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు చక్కటి సందేశాన్ని ఇవ్వడమే కాకుండా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం

**- బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్**




కల్వకుర్తి, నవంబర్ 13, తరంగాలు ప్రతినిధి : క్రీడలు పోటీ ద్వారా సహనాన్ని ఓటమి ద్వారా వినయాన్ని విజయంతో ఆత్మవిశ్వాసాన్ని నేర్పిస్తాయని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ హై స్కూల్ లో కడ్తాల్ జోనల్ స్థాయి 69వ స్కూల్ గేమ్ ఫెడరేషన్ ,ఖోఖో క్రీడాకారుల ఎంపిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎం.పీ.పీ.శ్రీనివాస్ యాదవ్ పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మన శరీరానికే కాదు మనసుకి కూడా బలం ఇస్తాయి. ప్రతి ఆట మన జీవితానికి ఒక పాఠం అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మూజీబూర్ రహేమాన్,మాజీ ఎంపీటీసీ అంబాజీ, మాజీ ఉప్ప సర్పంచ్ అజిజ్,నర్సింహ,నాయకులు విజయ్ కుమార్, శేఖర్ రెడ్డి,అరిఫ్, రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, పాఠశాలప్రధానోపాధ్యాయురాలు, నసీం సుల్తానా, ఉపాధ్యాయులు శేఖర్, ఆదర్శ రావు, పరమేష్, పాండు, శ్రీదేవి, పూర్ణిమా, నాగజ్యోతి, వివిధ మండలాల పీఈటీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకే తలమానికం రెడ్యాల రాములోరి పంచమ బ్రహ్మోత్సవాలు

- **రెడ్యాల లో బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే మురళీ నాయక్ దంపతులు**



మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, నవంబర్.13, తరంగాలు : రెడ్యాల గ్రామంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శ్రీ రాములోరి పంచమ బ్రహ్మోత్సవాలు భక్తి భావంతో, ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉ త్సవాల భాగంగా నిర్వహించిన శ్రీ పుష్పయాగం మరియు సప్తావరణముల కార్యక్రమంకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మురళీ నాయక్ -ఉమా నాయక్ దంపతులు హాజరై స్వామివారికి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలతో పూర్ణ కుంభం తో ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ నాయక్ మాట్లాడుతూ %-% "రాములోరి బ్రహ్మోత్సవాలు మానుకోట జిల్లాకు ఆధ్యాత్మిక గౌరవాన్ని తెచ్చిపెడుతున్నాయని, జిల్లాకే తలమానికంగా నిలుస్తున్నాయని కొనియాడారు. వెన్నం శ్రీకాంత్ రెడ్డి కుటుంబంలోక కళ్యాణం కోసం ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేయడం అభినందనీ-యమన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆర్చకులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చెక్ బౌన్స్ కేసులో వ్యక్తికి జైలు శిక్ష



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,నవంబర్. 13, తరంగాలు : చెక్ బౌన్స్ కేసులో ఓ వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. చెక్ బౌన్స్ కేసులో అడిషనల్ జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు వారి విచారణకు హాజరు కాకుండా 2019 నుండి తప్పించుకు తిరుగుతున్న తొర్రూర్ కి చెందిన గంగోత్రి వాటర్ ప్లాంట్ యజమాని బాదావత్ కిషన్ తండ్రి వెంకట్రాం తొర్రూర్ హైకోర్టు వారు వారంటీ జారీ చేయగా ఎస్ఐలు క్రాంతి కిరణ్ నరేష్ లు తమ సిబ్బందితో కలిసి అదుపులోకి తీసుకొని గురువారం కోర్టులో హాజరు పరచగా కోర్టు వారు బాధావత్ కిషన్ కి రిమాండ్ విధించి జైలుకు పంపించడం జరిగిందని ఎస్సై క్రాంతి కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలి

- జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి





నల్లబెల్లి, నవంబర్ 13 తరంగాలు : విద్యార్థులు లక్ష్యసాధనకై కృషి చేయాలని వరంగల్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి అన్నారు. గురువారం నల్లబెల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ ఆవుల సునీత అధ్యక్షతన స్ఫూర్తి లైఫ్ స్కిల్స్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో శుభనివాస్ హాజరై విద్యార్థులతో పరస్పర చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శుభనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు ఎదుర్కొనే భావోద్వేగాలను అధిగమించి ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్దేశించుకుని, దాన్ని సాధించే దిశగా కృషి చేయాలని, చదువులో స్ఫూర్తిగా కస్తూరిబాయి, మేరికం వంటి మహానుభావులను తీసుకోవాలని పిలుపునిచ్చారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పెంపొందించుకోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించుకునేందుకు ఆటలలో పాల్గొనడం అవసరమని సూచించారు. తదుపరి జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి విద్యార్థులతో మాట్లాడి ఎస్ ఏ పరీక్షల ఫలితాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు సాధించాలని సూచించారు. అనంతరం ఆమె పాఠశాల పరిసరాలను, స్టోర్‌రూమ్, డైనింగ్‌హాల్, వాష్‌రూమ్‌లు, మెనూను పరిశీలించారు. భోజన సమయంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి, ఎంపీడీవో శుభనివాస్ పిల్లలతో కలిసి భోజనం చేస్తూ, రోల్ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని బృందం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి, జ్యోతి ఉపాధ్యాయులు బృందం పాల్గొన్నారు.

# ఔదార్యం చాటుకున్న పదో తరగతి మిత్రులు

- స్నేహితులంటే వీళ్లే..స్నేహమంటే ఇదే.
- పుట్టెడు శోకంలో స్నేహితుడికి కొండంత అండగా నిలిచిన బాల్యమిత్రులు
- హితుడు కుంగిపోకుండా అర్థిక సాయం




వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 13, తరంగాలు : తన కూతురు చనిపోయి పుట్టుడు శోకంతో ఉన్న తమ స్నేహితుడికి ఆర్థిక సహాయం అందజేసి 1999-2000 బ్యాచ్ కి చెందిన పదో తరగతి మిత్రులు ఔదార్యం చాటుకున్నారు. వరంగల్ జిల్లా ఐనవోలు మండలం ఓంటి మామిడిపల్లి గ్రామానికి చెందిన గోనె రాజు కూతురు గోనె కీర్తన ఇటీవల మృతి చెందింది. కూతురు మరణంతో పుట్టుడు దుఖంలో వున్న స్నేహితుడికి మేమున్నామని స్నేహితులంతా ధైర్యం చెప్పి ఓదార్చారు. కూతురు చనిపోవడంతో ఎక్కడ తమ స్నేహితుడు మానసికంగా కుంగిపోతాడో అని భావించి, ఎటువంటి కష్టం వచ్చినా మేమున్నామని నిరూపించారు. పోయిన కూతురును తెప్పించలేకపోయినా ఆ స్నేహితుడు ఆ భాధ నుంచి బైటపడేందుకు స్నేహితులంతా కలిసి వచ్చి గుండె ధైర్యం నింపారు. కష్టంలో వున్న తన స్నేహితుడిని ఆదుకునేందుకు మిత్రులంతా కలిసి రూ. 54 వేలు సహాయం చేశారు. స్నేహితుడికి కొండంత అండగా నిలిచారు. స్నేహమంటే ఇదే అని నిరూపించారు. ఈ సందర్భంగా పదవ తరగతి మిత్రులు మాట్లాడుతూ మిత్రుడు రాజు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేట ప్రతినిధి, నవంబర్ 13,తరంగాలు : మృతుల కుటుంబాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎద్దు శ్రీనివాస్ తండ్రి ఎద్దు బచ్చన్న అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి బచ్చన్న భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అదే గ్రామానికి చెందిన మైనారిటీ నాయకులు మహమ్మద్ మైబు తండ్రి ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మన ధైర్యం కల్పించారు. అనంతరం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ గత కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ కమిటీ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, వర్ధన్నపేట మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల మహిళా అధ్యక్షురాలు మరుపట్ల అరుణ సాయికుమార్, వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్



అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మహమ్మద్ చోటే,గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఎద్దు రాజేంద్ర ప్రసాద్,ఐనవోలు దేవస్థానం డైరెక్టర్ గుంటి కుమారస్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం సమ్మయ్య, కొండా ఉపేందర్, బుర్ల రవి, సమ్మేట యాకయ్య, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్విమ్మింగ్ పుల్ లా వరంగల్ బస్టాండ్

- కాకతీయుల రాజధాని ఓరుగల్లులో బస్టాండ్ లేకపోవడం సిగ్గుచేటు
- కాంట్రాక్టర్లు,కమిషన్లపై ఉన్న శ్రద్ధ కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి మీద లేదు
- మంత్రి కొండా సురేఖ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మార్క్ ఈ బస్టాండ్
- బిఆరెస్, కాంగ్రెస్ పాపలకు వరంగల్ ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారు
- వరంగల్ బస్టాండ్ ప్రాంగణంలో బీజేపీ శ్రేణుల పడవ ప్రయాణం
- వరంగల్ బస్టాండులో పడవ ప్రయాణాన్ని ప్రారంభించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్




వరంగల్ ప్రతినిధి, నవంబర్ 13,తరంగాలు : వరంగల్ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్థతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని మండిపడ్డారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడకపోవడంతో వరంగల్ ఆత్మగౌరవ పోరాటం మహా ధర్నా- 2 పేరుతో గురువారం బీజేపీ వరంగల్ బస్టాండ్ ఏర్పాటు ప్రాంతంలో కాంగ్రెస్ టిఆర్ఎస్ నాయకులకు ఉచిత పడవ ప్రయాణం వినూత్న నిరసన చేపట్టింది. రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కారు.. కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టడం లేదంటూ మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నా.. పట్టించుకోకపోవడం ఆమె అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తామంటూ ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయమాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదన్నారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులు ఒక్కఅడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదల భూముల్ని కబ్జా చేయడంలో.. సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని, ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఆరోపించారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేసి ఉమ్మడి జిల్లా మంత్రుల మరియు శాసనసభ్యుల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జేల శ్రీరాములు, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు మహిళా మోర్చా తదితరులు పాల్గొన్నారు







# మృతుని కుటుంబానికి పరామర్శ ఆర్థిక సహాయం

## - రూ. 5వేలు అందజేసిన చింతపల్లి వెంకటయ్య గౌడ్



కల్వకుర్తి, నవంబర్ 13, తరంగాలు ప్రతినిధి : మృతుని కుటుంబాన్ని చింతపల్లి వెంకటయ్య గౌడ్ పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. మాడుగుల మండలం కలకొండ గ్రామంలో షేక్ షబ్బీర్ బాబా అనే వ్యక్తి రోడ్డు ప్రమాదం లో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వెంటనే స్పందించిన కలకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి చింతపల్లి వెంకటయ్య గౌడ్ బాధిత కుటుంబ సభ్యులు పరామర్శించి, వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం తమ వంతుగా 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి చింతపల్లి వెంకటయ్య గౌడ్ మానవత్వాన్ని చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షేక్ షబ్బీర్ బాబా ఎంతో మంచి వ్యక్తి అని అతని కుటుంబానికి తమ వంతు సహాయం చేయడం జరిగిందని, భవిష్యత్తులో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించడానికి ముందుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మల్లేష్. బచ్చమోని మల్లేష్, పులి కర్ణాకర్, గుండాల చంద్రయ్య రెడ్డి, మౌని తానేష్, చింతపల్లి నరసింహ, మల్లె సైదులు, బూరెల సాయి, కలకొండ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను రూపుమాపాలి

## - వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు





తరంగాలు, వర్ధన్నపేట , నవంబర్ 13 : మూఢనమ్మకాలను పాటించి ప్రాణహాని తలపెట్టుకోకూడదని, మూఢ నమ్మకాలు పాటించినట్లయితే అనర్థాలు తప్పవని, మూఢనమ్మకాలు విడనాడాలని వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు అన్నారు. గురువారం రాత్రి 9గంటలకు వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని శివనగర్ కాలనీలో మూఢ నమ్మకాల నిర్మూలన పై పోలీస్ కళజాత ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మూఢనమ్మకాలు, సామాజిక రుగ్మతలపై కళాజాత బృందం ప్రదర్శనల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు హాజరై మాట్లాడుతూ సమాజంలో మూఢనమ్మకాలపై అపోహలు తొలగించిండానికే పోలీస్ కళజాత ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికీ మాయలు, మంత్రాలు నమ్మి మోసపోతున్నారని, అలాంటి వాటిని నమ్మకూడదన్నారు. సాంకేతిక విజ్ఞానం పెరుగుతున్న ఈ రోజుల్లో మూఢనమ్మకాలతో జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గ్రామంలో ఇటీవల క్షుద్ర పూజలు చేశారనే సమాచారం ఉందన్నారు. గ్రామస్థులు భయాందోళన చెందకుండా ఉండాలని అన్నారు. అదేవిధంగా అలాంటి వారిని గుర్తించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాజాత సభ్యులు గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

# కోదండపూర్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన.. జిల్లా ఎస్‌పి టి శ్రీనివాస రావు

## - 44వ జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలకు నివారణ చర్యలు చేపట్టాలి.. జిల్లా ఎస్ పి ఆదేశాలు..



తరంగాలు, కోదండ పూర్, (ఇటిక్యాల), నవంబర్ 13 : ప్రతి నెల నెల వార్షిక తనిఖీలలో భాగంగా జోగులాంబ గద్వాల్ జిల్లా లలోని ప్రతి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు నవంబర్ నెల తనిఖీలలో భాగంగా, 13వ తేదీన కోదండపూర్ పోలీస్ స్టేషన్ ను గురువారం జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు సందర్శించి తనిఖీ చేశారు. కోదండపూర్ పోలీస్ స్టేషన్ కు తనిఖీ కోసం వచ్చిన జిల్లా ఎస్ పి పోలీస్ ల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా ఎస్ పి కి , డి.ఎస్.పి పూల బొకే అందించి స్వాగతం పలుకు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ పి సంబంధి పోలీస్ అధికారులతో మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్ పరిధిలో హైదరాబాద్ బెంగళూర్ 44వ జాతీయ రహదారిపై, ఇతర రహదారులపై ఈమధ్య రోజులలో అనేక రకాల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా, ప్రమాదాలపై తీసుకోవలసిన జాగ్రత్తలు, నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు ఆదేశించారు. జిల్లా ఎస్ పి తనిఖీలలో భాగంగా కోదండపూర్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన సందర్భంగా, అన్ని రకాల క్రైమ్ రికార్డ్ లను, శాంతి భద్రతల రికార్డులను ,పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బంది వేసు కునే యూనిఫారం దుస్తులు, దాచి పెట్టుకునే ట్రంక్ పెట్టెలను, తదితర వాటిని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు తనిఖీ చేసి పరిశీలించారు. 44వ జాతీయ రహదారిపై ఏ ప్రదేశంలో నైనా, ఎక్కడ లారీల డ్రైవర్లు వారి వారి వాహనాలను ఆపుకొని నిద్రపోకూడదని, ఇలాంటి వాహనాల డ్రైవర్లకు ముందస్తుగా సూచనలు సలహాలు హెచ్చరికలు తెలియజేయాలని, జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు ఆదేశించారు. రోడ్డు సేఫ్టీ కోసం ఏర్పాటుచేసిన, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీలు పనిచేసే విధంగా చూడాలని జిల్లా ఎస్ పి తెలియజేశారు. పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదులు చేయడానికి వచ్చే ప్రతి ఒక్కరి తో మర్యాదగా ప్రవర్తించి వివరాలు తెలుసుకొని కేసులు తీసుకోవాలని జిల్లా ఎస్ ఎస్ పి టి శ్రీనివాసరావు, కోదండపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ ఐ కే మురళిని ఆదేశించారు . సైబర్ నేరాల నివారణకు కమ్యూనిటీ పోలీసింగ్ చర్యలు చేపట్టాలన్నారు. సీసీ కెమెరాలు ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి ఒక్కరు కోదండపూర్ యూనిఫామ్ ధరించి తలపై టోపీలు పెట్టుకుని డ్యూటీలో విధులు నిర్వహించాలని జిల్లా ఎస్ పి టి శ్రీనివాసరావు ఈ సందర్భంగా ఆదేశించారు. జిల్లా ఎస్ పి వెంబడి , డి ఎస్ పి మొగిలయ్య, సిఐ రవిబాబు, తదితర పోలీస్ స్టేషన్ల ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలోని నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి వినయ్ రెడ్డికి వినతి



తరంగాలు,, ఆర్మూర్, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలపై కాలనీల కమిటీ సభ్యులు. పట్టణంలోని వివిధ కాలనీల కమిటీ సభ్యులు గురువారం రోజున ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి ని కలిసి వివిధ కాలనీలలో నెలకొన్న సమస్యలను తీర్చాలని ,అభివృద్ధికై నిధులు మంజూరు చేయించాలని వినతి పత్రం అందజేశారు . దీనికి ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వీలైనంత తొందరగా కాలనీలలో ఏర్పడిన సమస్యలను పరిష్కార మార్గం చూపి ఇలాంటి ఇబ్బందులు కలగకుండా పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీలా అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రకృతి ఆయుర్వేద పంచకర్మ హాస్పిటల్ ని ప్రారంభించిన కాంగ్రెస్ ఇంచార్జి వినయ్ రెడ్డి



తరంగాలు,, ఆర్మూర్, నవంబర్ 13 : నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణం మహాలక్ష్మి కాలనీ, ఎం జె హాస్పిటల్ రోడ్ లో నూతనబి ప్రకృతి ఆయుర్వేద పంచకర్మ & హెూమియోపతి హాస్పిటల్ ని ప్రారంభించిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ మాజి కౌన్సిలర్ సడక్ వినోద్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయ్ అగర్వాల్,గదారి గోపి,నారాయణ,చిట్టి,భుపెందర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్లకు ప్రభుత్వం భరోసా

## - రాష్ట్ర సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..



తరంగాలు, జగిత్యాల, నవంబర్ 13 : ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం వయో వృద్ధుల పోషణ సంక్షేమ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ వారికీ భరోసా కల్పిస్తున్నదని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గురువారం కలెక్టరేట్ ఐ. వో. సి. హాలు లో జిల్లా సంక్షేమ శాఖ ముద్రించిన వయోవృద్ధుల వారోత్సవాల పోస్టర్లని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రికి పుష్పగుచ్చం అందించి సన్మానించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వృద్ధ తల్లిదండ్రులను నిరాదరించే ప్రభుత్వ ఉద్యోగుల వేతనాల్లోంచి 15 శాతం వరకు చెల్లించేలా ఉత్తర్వులు జా రీచేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. జిల్లా లోని వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేశామన్నారు. వయోవృద్ధులకు సేవలందిస్తున్న సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ను, వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమం లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, అదనపు కలెక్టర్లు బి. ఎస్. లత, బి. రాజా గౌడ్,జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ బి. నరేష్, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరీశెట్టి విశ్వ నాథం, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, కోశాధికారి వి. ప్రకాష్ రావు, యాకోబు హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలి



తరంగాలు, యాదాద్రి భువనగిరి, నవంబర్ 13 : ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని యాదాద్రి భువనగిరి జిల్లా అధికారి రమణి సూచించారు. నారాయణపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల, తెలంగాణ మోడల్ స్కూల్, గిరిజన సంక్షేమ కళాశాల, సర్వేల్ రెసిడెన్షియల్ తెలంగాణ గురుకుల కళాశాల ను గురువారం ఆమె తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల హాజరు పెంచాలని, సిలబస్ పూర్తి చేసి స్టడీ అవర్స్ నిర్వహించాలన్నారు. ప్రాక్టికల్స్ నిర్వహించి రాబోయే వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కళాశాలల ప్రిన్సిపల్సుకు, అధ్యాపకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాతేశ్వరి, గిరిజన సంక్షేమ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లింగస్వామి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీప జోషి, తెలంగాణ రాష్ట్ర గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సతీష్, ఆయా కళాశాలల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్



తరంగాలు, మర్రిగూడ, నవంబర్ 13 : మర్రిగూడ మండలం తమ్మడపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కొట్టం రమేష్ యాదవ్ కుమారుడి వివాహ మహోత్సవ కార్యక్రమం మాల్ పట్టణంలోని శ్రీ సాయి ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగింది, ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంత రాజు గౌడ్ హాజరై నూతన వధూవరులు అనూష – అరవింద్ యాదవ్ లను ఆశీర్వదించడం జరిగింది, వారితోపాటు మర్రిగూడ మాజీ ఎంపీపీ మెందు మోహన్ రెడ్డి, చిట్యాల యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఆదిభట్ల మున్సిపల్ టౌన్ ప్లాన్ అధికారి వరప్రసాద్



తరంగాలు, ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 : ఏసీబీ వలలో అవినీతి చేప చిక్కింది. హైదరాబాద్ జోన్ 2 ఏసీబీ డిఎస్పి గంగాసాని శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిబట్ల మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్ మున్సిపాలిటీలో 400 గజాల ఇంటి అనుమతుల కొరకై ఇంటి యజమాని మోత్కూర్ ఆనంద్ నుండి రూ. లక్ష డిమాండ్ చేయగా రూ. 75 వేలు ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్ వేధింపులు భరించలేక బాధితుడు ఏసీబీ ని ఆశ్రయించగా పథకంలో భాగంగా రూ. 75 వేలు ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ మేరకు గురువారం టౌన్ ప్లానింగ్ అధికారి వరప్రసాద్ తన అసిస్టెంట్ వంశి ద్వారా బాధితుడిని నుంచి రూ. 75 వేలు లంచం తీసుకుంటుండగా హైదరాబాద్ జోన్ 2 ఏసీబీ డిఎస్పి గంగాసాని శ్రీధర్ బృందం రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జోన్ 2 ఏసీబీ డిఎస్పి గంగాసాని శ్రీధర్ మాట్లాడుతూ వరప్రసాద్ మరో రెండు మున్సిపాలిటీలకు టౌన్ ప్లాన్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారని, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# సామాన్యునికి అందుబాటులో ఉండేలా వైద్య సేవలు అందించాలి

## – సరిత ఫిజియోథెరపీ ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి





తరంగాలు, ఇబ్రహీంపట్నం, నవంబర్ 13 : వైద్యులు లాభాపేక్షే ధ్యేయంగా కాకుండా సామాన్యునికి అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపల్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సరిత ఫిజియోథెరపీ సెంటరును గురువారం ఏఎంసీ చైర్మన్ గురునాథ్ రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం కేంద్రంలో సామాన్యులకు అందుబాటులో ఉండేలా, అత్యాధునిక వైద్య పరికరాలతో, అనుభవజ్ఞులైన టెక్నీషియన్ తో ఫిజియోథెరపీ సెంటరును నిర్వహించాలని సూచించారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తూ దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం సరిత ఫిజియోథెరపీ సెంటర్ నిర్వాహకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఇతర నాయకులను పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ డి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలరాజ్, కప్పరి చందు, బర్ల జగదీశ్వర్, ఫిజియోథెరపీ సెంటర్ నిర్వాహకులు, ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించాలి



తరంగాలు, యాదాద్రి భువనగిరి, నవంబర్ 13 : చేనేత కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు వెంటనే రూ. 1 లక్ష రుణాలను ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలనీ తెలంగాణ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకుడు కర్నాటి మారయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులు ఎదురుకుంటున్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ తమ సంఘము ఆధ్వర్యంలో గురువారం నారాయణపురం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత కార్మికులకు రూ ఒక లక్ష లోపు బ్యాంకు రుణాలను మాఫీ చేస్తామని 14 నెలల క్రితం ప్రకటించి ప్రభుత్వం ఇప్పటికీ మాఫీ చేయలేదని తెలిపారు. చేనేత కార్మికులకు నేతన్న భరోసా పథకంలో మగ్గం వేసే వారికి ఏడాదికి రూ.18000, అనుబంధ కార్మికుడికి రూ.6000 చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేస్తామని ప్రకటించిన పథకాలు అతీగతీ లేవని విమర్శించారు. నేతన్నకు భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని, చేనేత సహకార సంఘాలు అప్పుల్లో కూరుకపోయినందున సంఘాల అప్పులన్నీ మాఫీ చేయాలని, నూతనంగా క్యాష్ క్రెడిట్ మంజూరు చేయాలని కోరారు. 2018 లో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా వాయిదా వేస్తూ వస్తున్నారని, ఇప్పటికైనా సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించి నూతన పాలకవర్గాలకు బాధ్యతలు అప్పగించాలని కోరారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పించే చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చేనేత పై జిఎస్టిని పూర్తిగా ఎత్తివేయాలని కోరారు. అనంతరం పలు డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ కు అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో చేనేత కార్మికులు పగిడిమర్రి విష్ణు, గంజి వేణు, పొట్టబత్తిని రాజు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

# జూదం ఆడుతున్న నలుగురు అరెస్ట్

- **జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**
- **చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఉక్కు పాదంతో అణచి వేస్తాం**



తరంగాలు, మెదక్, నవంబర్ 13 : మెదక్ జిల్లా కుల్చారం మండలం యెనగండ్ల గ్రామ పరిధిలోని అమ్మోరు ఆలయం వెనుక జూదం ఆడుతున్నారని విశ్వసనీయ సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి తన సిబ్బందితో కలిసి జూదం ఆడుతున్న వారిపై మెరుపు దాడి చేసి పట్టుకున్నారు. ఈ దాడిలో నలుగురు వ్యక్తులను పట్టుకొని వారి వద్ద నుండి రూ.16,712/- నగదు, 4 మొబైల్ ఫోన్లు, 52 పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్, మాదక ద్రవ్యాలు సేవిస్తూ చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే దురాశ తో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని, వీటి ద్వారా కుటుంబాలు నష్టపోతున్నాయని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ కు అందించి శాంతి భద్రతల పరిరక్షణలో భాగస్వాములు కావాలని, సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

# అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



తరంగాలు, మెదక్, నవంబర్ 13 : అంతర్జాతీయ వయోవృద్ధుల వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ తల్లిదండ్రుల వయోవృద్ధుల వారోత్సవాలను పురస్కరించుకొని రూపొందించిన వాల్ పోస్టర్ లను స్థానిక కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఎవరైనా తల్లిదండ్రులను అగౌరవ పరిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, మెదక్ సిడిపిఓ స్వరూప, సీనియర్ సీనియర్ సిటిజన్స్ తదితరులు పాల్గొన్నారు.

# టాలీవుడ్‌లో మాటల యుద్ధం

## - బండ్ల వ్యాఖ్యలకు ఎస్‌కేఎన్ కౌంటర్!



టాలీవుడ్‌లో ఈ మధ్య సినిమా ఈవెంట్లు మాటల యుద్ధాలకు వేదికగా మారుతున్నాయి. కొందరు సెలబ్రిటీలు ఉత్సాహంతోనో, భావోద్వేగంతోనో చేసే వ్యాఖ్యలు పెద్ద వివాదాలకు దారితీస్తున్నాయి. తాజాగా నిర్మాత బండ్ల గణేశ్, మరో నిర్మాత ఎస్‌కేఎన్ మధ్య పరోక్షంగా సాగుతున్న మాటల యుద్ధం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. విజయ్ దేవరకొండను ఉద్దేశించి బండ్ల చేసిన వ్యాఖ్యలకు ఎస్‌కేఎన్ గట్టి కౌంటర్ ఇచ్చారని సినీ వర్గాలు భావిస్తున్నాయి.

**విషయం ఏమిటంటే..**

రష్మిక మందన్న ప్రధాన పాత్రలో వచ్చిన 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా సక్సెస్ మీట్‌కు ముఖ్య అతిథిగా విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ఎస్‌కేఎన్ మాట్లాడుతూ విజయ్‌ను ఆకాశానికెత్తేశారు. "రాజు అప్పుడప్పుడూ కనిపించకపోవచ్చు కానీ ప్రిన్స్ ఎప్పటికీ ప్రిన్సే. సింహం అడవిలో ఉన్నా, బోనులో ఉన్నా సింహమే. మరో 6-9 నెలల్లో విజయ్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తాడు. ఒక్కసారి కొడితే ఫ్లూక్ అంటారు, రెండోసారి కొడితే ఫేక్ అంటారు, మూడోసారి కొడితే ఇండస్ట్రీ షేక్ అంటారు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

కొన్ని రోజుల క్రితం 'కె ర్యాంప్' అనే సినిమా ఈవెంట్‌లో బండ్ల గణేశ్ మాట్లాడుతూ, "కొంతమందికి ఒకట్రెండు హిట్లు రాగానే లూజ్ ప్యాంట్లు, కళ్లజోడు వేసుకుని వాట్సప్ అంటూ ఓవరాక్షన్ చేస్తారు" అని వ్యాఖ్యానించారు. ఈ కామెంట్స్ విజయ్ దేవరకొండను లక్ష్యంగా చేసుకుని చేసినవేనని పెద్ద దుమారం రేగింది. విజయ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో బండ్లపై తీవ్రంగా స్పందించారు. ఆ తర్వాత తాను ఎవరినీ ఉద్దేశించి అనలేదని బండ్ల వివరణ ఇచ్చినా, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఈ నేపథ్యంలోనే ఎస్‌కేఎన్ వ్యాఖ్యలను బండ్లకు కౌంటర్‌గా చూస్తున్నారు.

అయితే ఇప్పుడు ఎస్‌కేఎన్ వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. గతంలో 'తెలుసు కదా' సినిమా సక్సెస్ మీట్‌లో ఇదే ఎస్‌కేఎన్, బండ్ల గణేశ్ ను పొగడ్తలతో ముంచెత్తారని గుర్తుచేస్తున్నారు. "మొన్నటి వరకు బండ్లను పొగిడిన నువ్వేనా, ఇప్పుడు విజయ్ మెప్పు కోసం ఆయన్ను టార్గెట్ చేసేది?" అంటూ సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు.

# ప్రమోషన్లు షురూ..

# "అఖండ 2" నుంచి కీలక అప్డేట్

బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం "అఖండ 2". ఈ సినిమాపై ఇప్పటికే అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొనగా, ఆ ఉత్సాహాన్ని రెట్టింపు చేసేందుకు చిత్ర బృందం సిద్ధమైంది. సినిమా నుంచి మొదటి పాటను విడుదల చేసేందుకు ముహూర్తం ఖరారు చేసింది. రేపు ముంబైలోని జుహూ పీవీఆర్‌లో ఈ పాట విడుదల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. ఈ పాటకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని సంగీత దర్శకుడు ఎస్.ఎస్. తమన్ సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ఈ పాటను ప్రముఖ గాయకులు శంకర్ మహదేవన్, కైలాశ్ ఖేర్ కలిసి ఆలపించారని తెలిపారు. "ఈ పాట వింటే మీకు నిద్రపట్టదు. ఆ ఎనర్జీ మనలో తాండవం చేస్తుంది. ఇది కేవలం పాట కాదు, శివుడి శక్తి" అంటూ తమన్ చేసిన పోస్ట్ అభిమానుల్లో అంచనాలను ఆకాశానికి చేర్చింది. ఈ ఒక్క అప్‌డేట్‌తో సినిమా మ్యూజికల్ ప్రమోషన్లకు అదిరిపోయే ఆరంభం లభించినట్లయింది. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ల వేగాన్ని పెంచింది. తెలుగుతో పాటు హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతున్న ఈ సినిమాకు అన్ని మార్కెట్లలోనూ గట్టిగా ప్రచారం కల్పించాలని భావిస్తున్నారు. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, "అఖండ 2" అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చిందని తెలుస్తోంది. ఈ హైప్‌ను ప్రేక్షకులకు చేరవేయాలంటే సరైన సమయంలో టీజర్, ట్రైలర్‌తో పాటు ఆల్బమ్‌ను విడుదల చేయడం చాలా కీలకం. అందుకే రాబోయే రోజుల్లో బాలయ్య-బోయపాటి-తమన్ త్రయం ప్రమోషన్ల విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు సమాచారం. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై నిర్మిస్తున్న ఈ సినిమాకు, విడుదల ముందు "ఓజీ" తరహాలో స్పెషల్ ప్రీమియర్ షోలు ఏర్పాటు చేసే యోచనలో నిర్మాతలు ఉన్నట్లు కూడా ప్రచారం జరుగుతోంది. ఇది సినిమాపై అంచనాలను మరింత పెంచుతుందని వారు భావిస్తున్నారు. మరోవైపు, బాలయ్య అభిమానులు సోషల్ మీడియాలో "మాస్ ఈజ్ బ్యాక్", "బోయపాటి ఫైర్ రిటర్న్స్" వంటి హ్యాష్‌ట్యాగ్‌లతో ఇప్పటికే సందడి చేస్తున్నారు.




# పాసులు ఉన్నవారే రండి..


## 'గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌కు వారికి నో ఎంట్రీ - రాజమౌళి



ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరగనున్న 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్‌పై కీలక ప్రకటన చేశారు. ఇది అందరికీ ప్రవేశం ఉండే ఓపెన్ ఈవెంట్ కాదని, కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే హాజరుకావాలని ఆయన స్పష్టం చేశారు. ఈవెంట్ భద్రతా ఏర్పాట్లు, నిబంధనలపై గురువారం సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఈవెంట్ విజయవంతం కావాలంటే అభిమానుల సహకారం ఎంతో అవసరమని రాజమౌళి పేర్కొన్నారు. "ఈవెంట్‌కు హాజరయ్యే ప్రతీ ఒక్కరి భద్రతను దృష్టిలో ఉంచుకుని పోలీసులు చాలా కఠినమైన సూచనలు జారీ చేశారు. దయచేసి అందరూ సహకరించాలి. ఇది ఓపెన్ ఈవెంట్ కాదు. కేవలం ఫిజికల్ పాసులు ఉన్నవారు మాత్రమే లోపలికి రావాలి" అని ఆయన స్పష్టం చేశారు. కొందరు ఆన్‌లైన్‌లో పాసులు విక్రయిస్తున్నారని, ఇది ఓపెన్ ఈవెంట్ అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అలాంటి వాటిని అస్సలు నమ్మవద్దని రాజమౌళి తెలిపారు. ఈవెంట్ వేదిక వద్దకు చేరుకునే మార్గాల గురించి కూడా ఆయన వివరించారు. "మీ పాసులపై క్యూఆర్ కోడ్‌లు ఉంటాయి. వాటిని స్కాన్ చేస్తే, వేర్వేరు ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ఎలా చేరుకోవాలో స్పష్టమైన వీడియోల రూపంలో సూచనలు లభిస్తాయి" అని తెలిపారు. దారిపొడవునా సైన్ బోర్డులు కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనల నేపథ్యంలో పోలీసులు ఈసారి భద్రత విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తున్నారని, ఇది మనందరి భద్రత కోసమేనని రాజమౌళి అన్నారు. భద్రతా కారణాల దృష్ట్యా 18 ఏళ్లలోపు పిల్లలకు, వృద్ధులకు ఈవెంట్‌కు అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారని, కాబట్టి వారు ఇళ్ల వద్ద నుంచే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎల్లుండి జరగనున్న ఈ 'గ్రాండ్ గ్లోబ్ ట్రాటర్' ఈవెంట్ ఒక అద్భుతమైన దృశ్యకావ్యంగా నిలవనుందని ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. దాదాపు 50,000 మందికి పైగా అభిమానులు ఒకేచోట హాజరుకానుండటంతో భారత సినీ చరిత్రలోనే ఇది అతిపెద్ద లైవ్ ఫ్యాన్ ఈవెంట్‌లలో ఒకటిగా నిలవనుంది. ప్రపంచంలోనే అతిపెద్ద స్టేజ్, స్క్రీన్ (100 అడుగుల ఎత్తు, 130 అడుగుల వెడల్పు) ఈ కార్యక్రమం కోసం ఏర్పాటు చేస్తుండటం విశేషం.

# ఆ సినిమా తర్వాత దేశంలో సగం మంది నన్ను చంపాలనుకున్నారు

## - అదా శర్మ



విలక్షణమైన కథలతో ప్రేక్షకులను ఆకట్టుకునే నటి అదా శర్మ తాను ఎదుర్కొన్న తీవ్రమైన బెదిరింపుల గురించి సంచలన వ్యాఖ్యలు చేశారు. 2023లో విడుదలై దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన 'ది కేరళ స్టోరీ' సినిమా తర్వాత దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని ఆమె తాజాగా వెల్లడించారు. ఆ సమయంలో మిగతా సగం మంది తనకు మద్దతుగా నిలిచి కాపాడారని తెలిపారు.


ఈ విషయంపై అదా శర్మ మాట్లాడుతూ, "రిస్క్‌తో కూడిన పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు విలువ వస్తుంది. నేను '1920' సినిమాతో పరిశ్రమలోకి వచ్చాను. నా తొలి చిత్రమే ఒక పెద్ద సాహసం. 'ది కేరళ స్టోరీ' వచ్చే వరకు మంచి స్క్రిప్ట్ కోసం ఎదురుచూశాను. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ పూర్తిగా మారిపోయింది. దాని తర్వాత నేను నటించిన 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చిత్రాల సమయంలోనూ తీవ్రమైన బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకుంటే, మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపిస్తూ నన్ను రక్షించారు" అని అన్నారు.

తన స్క్రిప్ట్ ఎంపిక గురించి వివరిస్తూ, సవాలుతో కూడిన పాత్రలనే తాను ఇష్టపడతానని అదా స్పష్టం చేశారు. "పాత్రలో భావోద్వేగం, యాక్షన్ సన్నివేశాలు తప్పనిసరిగా ఉండాలి. నా పాత్రలో ఎమోషనల్ టచ్ ఉండి, అది చూసి నా కుటుంబం కాస్త ఆందోళన చెందాలి. అలాంటి అంశాలు లేకపోతే ఆ పాత్ర ఎందుకు చేయాలనిపిస్తుంది" అని ఆమె తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. మొత్తంగా, కెరీర్‌లో రిస్క్ తీసుకోవడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానని అదా శర్మ పేర్కొన్నారు.

# రషి.. నువ్వు అమేజింగ్ ఉమెన్

## - రష్మిక గురించి విజయ్ ఎమోషనల్ స్పీచ్

రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రం విజయోత్సవ వేడుకకు హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రష్మిక నటనపై, వ్యక్తిత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా చూసి తాను ఎంతో భావోద్వేగానికి గురయ్యానని, రష్మిక ప్రయాణం చూస్తుంటే గర్వంగా ఉందని అన్నారు. తన ప్రసంగం అంతటా ఆయన రష్మికను 'రషి' అని ఆప్యాయంగా సంబోధించడం విశేషం. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ... "ఈరోజే సినిమా చూశాను. నన్ను చాలా ఎమోషనల్ చేసింది. చాలా చోట్ల కన్నీళ్లు ఆపుకోవాల్సి వచ్చింది. ఇటీవల కాలంలో వచ్చిన ఉత్తమ చిత్రాల్లో ఇది ఒకటి అనిపించింది. సినిమాలో చూపించిన సంబంధం చూసి బాధ కలిగింది. బంధాలు స్నేహపూర్వకంగా ఉండాలి. మన భాగస్వామి కలలకు, సంతోషానికి మనం రక్షణగా నిలబడాలి తప్ప వాళ్లను కంట్రోల్ చేయకూడదు" అని అభిప్రాయపడ్డారు. రష్మిక గురించి మాట్లాడుతూ... "నేను రష్మికను 'గీత గోవిందం' సమయం నుంచి చూస్తున్నాను. ఆమెలో ఒక తెలియని అమాయకత్వం ఉంటుంది. తన గురించి కాకుండా సెట్‌లో అందరూ సంతోషంగా ఉండాలని ఆలోచిస్తుంది. ఇప్పటికీ ఆమె అలానే ఉంది. అక్కడి నుంచి మొదలైన ఆమె ప్రయాణం, ఇప్పుడు 'ది గర్ల్‌ఫ్రెండ్' లాంటి బలమైన కథలను ఎంచుకునే స్థాయికి చేరింది. ఆమె జర్నీ చూస్తుంటే నాకు ఎంతో గర్వంగా ఉంది" అని విజయ్ అన్నారు. "నన్ను ఎవరైనా గెలికితే నేను రివర్స్‌లో వెళ్తాను. కానీ రషి అలా కాదు. ప్రపంచం ఎన్ని మాటలన్నా పట్టించుకోకుండా ప్రశాంతంగా తన పని తాను చేసుకుంటూ వెళ్తుంది. ఇతరుల పట్ల దయతో ఉంటుంది. ఈ ప్రపంచం తనను మార్చకూడదని అనుకుంటుంది. రషి.. నువ్వు నిజంగా ఒక అమేజింగ్ ఉమెన్" అంటూ విజయ్ దేవరకొండ భావోద్వేగంగా ప్రసంగించారు. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ది గర్ల్‌ఫ్రెండ్' చిత్రంలో దీక్షిత్ శెట్టి, అను ఇమ్మాన్యుయేల్ కీలక పాత్రలు పోషించారు. ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం మంచి టాక్‌తో డీసెంట్ వసూళ్లను సాధిస్తోంది.



Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com